తేదీ. 27-12-2018,

# పత్రికా ప్రకటన

## రాష్ట్రంలో ఔషధ మొక్కల సాగుకు ప్రోత్సాహం

- వ్యవసాయ ముఖ్య కార్యదర్శి సి. పార్థసారథి I.A.S.,

"బై బ్లాక్ ఒప్పందం"లో రైతులు ఔషధ మొక్కలు సాగు చేసి లాభాలు పొందవచ్చని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి సి. పార్థసారథి I.A.S. అన్నారు. రాజేంద్రనగర్‌లోని ఔషధ సుగంధ ద్రవ్య మొక్కల పరిశోధన స్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన "అలోవీర ప్రాసెసింగ్ ప్లాంటు", "బిల్డింగ్" ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఔషధ, సుగంధ ద్రవ్య మొక్కల వాణిజ్య సాగుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. అలోవీరా ప్రాసెసింగ్ ప్లాంటు ఏర్పాటుతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైతులు తాము పండించిన అలోవీరాను ఇక్కడ ప్రాసెసింగ్ చేసుకునే అవకాశం ఉంది. అలాగే అలోవీరా, ఇతర ఔషధ మొక్కల పెంపకంలో మెళకువలను ఇక్కడి పరిశోధనా స్థానంలోని నిపుణులు అందిస్తారు. మొక్కల పెంపకంపై యువ రైతులకు రెండు నుండి 8 రోజులపాటు శిక్షణ కూడా ఇచ్చే సౌకర్యాన్ని కల్పించినట్లు పార్థసారథి అన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న యువకులు సొంతంగా ప్రాసెసింగ్ ప్లాంట్లు పెట్టుకునేందుకు ప్రభుత్వ సంస్థలు సైతం ఆర్థిక సహాయం చేస్తాయన్నారు. "ఔషధ మొక్కల పరిశోధన స్థానం" జాతీయ నైపుణ్య శిక్షణ కేంద్రంగా కూడా ఉందని డాక్టర్ ఎం.పద్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డాక్టర్ భగవాన్, డీన్ డాక్టర్ ఎం. విజయ, రిజిష్ట్రార్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, కంప్ట్రోలర్ డాక్టర్ కిరణ్ పాల్గొన్నారు.